# జీర్ణ వ్యవస్థ

1. **కింది వాటిలో దంతాలు లేని జీవులు?**

ఎ) చేపలు బి) కప్ప

సి) తాబేలు డి) పాములు

2. **దంతాలపై 'ఎనామిల్' ఆరోగ్యంగా ఏర్పడడానికి తోడ్పడే మూలకం?**

ఎ) కాల్షియం బి) పాస్ఫరస్ సి) ఐరన్ డి) ఫ్లోరిన్

3. **మానవుడి జీవిత కాలంలో ఒక్కసారి మాత్రమే ఏర్పడే దంతాలు?**

ఎ) కుంతకాలు బి) రదనికలు సి) అగ్రచర్వణకాలు డి) చర్వణకాలు

4. **వీటిలో అవశేష అవయవం?**

ఎ) జ్ఞానదంతాలు బి) ఉండూకం సి) రదనికలు డి) పైవన్నీ

5. **'నాలుక లేని' జంతువు?**

ఎ) కప్ప బి) చేప సి) పక్షి డి) పాము

6. **కింది వాటిలో 'రుచి' గా పరిగణించనిది?**

ఎ) తీపి బి) చేదు సి) ఉప్పు డి) కారం

7. **'జఠర నిర్గమ సంవరిణి' కింది వ్యవస్థలో భాగంగా ఉంటుంది?**

ఎ) రక్తప్రసరణ బి) శ్వాస సి) నాడీ డి) జీర్ణ

8. **జఠర రసంలో ఉండే 'హైడ్రోక్లోరిక్ ఆమ్లం' (HCl) విధి?**

1) ఆహారంలోని సూక్ష్మజీవులను నాశనం చేయడం

2) పెప్సిన్ ఎంజైమ్‌ను ఉత్తేజితం చేయడం

3) జఠర రసానికి ఆమ్ల లక్షణం కలిగించడం

ఎ) 1 బి) 3 సి) 1, 2 డి) 1, 2, 3

9. **'పెప్సిన్' వేటిని జీర్ణం చేస్తుంది?**

1) పిండిపదార్థాలు 2) కొవ్వులు 3) కేంద్రక ఆమ్లాలు 4) ప్రొటీన్‌లు

ఎ) 1 బి) 1, 2 సి) 1, 2,4 డి) 4

10. **లాలాజలంలో ఉండే ఎంజైమ్?**

1) లైసోజైమ్ 2) టయలిన్

3) పెప్సిన్

ఎ) 1 బి) 2 సి) 1, 3 డి) 1, 2

**11. గవద బిళ్లలు (Mumps) ఏ అవయవాలను ప్రభావితం చేస్తాయి?**

ఎ) దంతాలు బి) లాలాజలగ్రంథులు

సి) జీర్ణాశయం డి) కండరాలు

**12. సరైనదాన్ని గుర్తించండి?**

1) దుంపలు – ప్రొటీన్‌లు

2) వెన్న – కొవ్వులు

3) బియ్యం – పిండిపదార్థాలు

ఎ) 1 బి) 1, 2 సి) 2, 3 డి) 2

**13. 'పెప్సిన్' కింది జీర్ణ రసంలో ఉంటుంది?**

ఎ) లాలాజలంబి) పైత్యరసం

సి) జఠర రసండి) క్లోమరసం

**14. పాముల్లో రూపాంతరం చెంది విష గ్రంథులుగా మార్పు చెందేవి?**

ఎ) కాలేయం బి) కన్నీటి గ్రంథులు

సి) లాలాజల గ్రంథులు డి) నాసికా గ్రంథులు

**15. మానవుడిలో జీర్ణక్రియ ప్రారంభంలో మొదటి సారిగా జీర్ణమయ్యే పదార్థాలు?**

ఎ) కేంద్రక ఆమ్లాలు బి) పిండిపదార్థాలు

సి) కొవ్వులు డి) ప్రొటీన్‌లు

**16. కింది ఏ మూలకం లోపం వల్ల దంతక్షయం ఏర్పడుతుంది?**

ఎ) ఐరన్ బి) ఫ్లోరిన్

సి) కాల్షియం డి) అయోడిన్

**17. కింది ఏ జంతువుల జీవిత కాలంలో అనేకసార్లు దంతాలు ఏర్పడతాయి?**

ఎ) గుర్రం బి) మానవుడు

సి) ఏనుగు డి) చేపలు

**18. శరీరంలో అతి పెద్ద గ్రంథి?**

ఎ) పిట్యుటరీ బి) థైరాయిడ్

సి) క్లోమం డి) కాలేయం

**19. కాలేయంలో నిల్వ ఉండేది?**

1) గ్లైకోజన్ 2) ఐరన్

3) విటమిన్ – ఎ

ఎ) 1 బి) 1, 3 సి) 2, 3 డి) 1, 2, 3

**20. మానవుడి శరీరంలో అత్యధిక పునరుత్పత్తి శక్తి కలిగిన అవయవం?**

ఎ) చర్మం బి) కాలేయం

సి) క్లోమం డి) మెదడు

21. 'పిత్తాశయం' (Gall bladder) ఏ అవయవంలో భాగం?

ఎ) చర్మం బి) మెదడు

సి) కాలేయం డి) క్లోమం

22. ఆహారం అత్యధికంగా ఏ భాగంలో జీర్ణమ వుతుంది?

ఎ) నోరు బి) జీర్ణాశయం

సి) చిన్నపేగు డి) పెద్దపేగు

23. పైత్యరసం వల్ల జీర్ణమయ్యే పదార్థం?

ఎ) కొవ్వులు బి) పిండి పదార్థం

సి) ప్రొటీన్‌లు డి) పైవేవీ కావు

24. 'ఎంటరిక్ జ్వరం' ఏ అవయవానికి సంబంధించింది?

ఎ) చిన్నపేగు బి) కాలేయం

సి) క్లోమం డి) చర్మం

25. 'అమీబియాసిస్' ఏ అవయవాన్ని ప్రభావితం చేస్తుంది?

ఎ) పెద్ద పేగు బి) కాలేయం

సి) చిన్న పేగు డి) క్లోమం

26. 'కనిబాలిజం' (స్వజాతి భక్షణ)ను ప్రదర్శించే జీవి?

ఎ) గుర్రం బి) రాచనాగు

సి) ఎలుక డి) పిల్లి

27. వీటిలో కీటకాహార మొక్క (ఇన్సెక్టివోరస్)?

ఎ) టెక్టోనా బి) డ్రాసిరా

సి) అనకార్డియం డి) అజాడిరక్టా

28. అమీబియాసిస్ (డీసెంట్రీ) వ్యాధి కలిగించే కారకం?

ఎ) బ్యాక్టీరియా బి) వైరస్

సి) ప్రోటోజోవా డి) శిలీంధ్రం

29. కలరా వ్యాధి కారకం?

ఎ) బ్యాక్టీరియా బి) వైరస్

సి) ప్రోటోజోవా డి) శిలీంధ్రం

30. కొవ్వులను జీర్ణం చేసే ఎంజైమ్?

ఎ) పెప్సిన్ బి) టయలిన్



SAKSHI

సి) అమైలేజ్ డి) లైపేజ్

31. చిన్నపేగుకు సంబంధించిన వ్యాధి?

ఎ) కలరా బి) టైఫాయిడ్

సి) డయేరియాడి) పైవన్నీ

32. కలుషిత నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి?

1) టైఫాయిడ్

2) హెపటైటిస్ 3) కలరా

ఎ) 1 బి) 1, 3 సి) 2, 3 డి) 1, 2, 3

33. పట్టుపురుగులోని పట్టును స్రవించే పట్టు గ్రంథులు వేటి రూపాంతరం?

ఎ) కాలేయం బి) క్లోమం

సి) లాలాజలగ్రంథులు డి) పైవేవీ కావు

34. పొడవైన ఏనుగు దంతాలు మానవుడిలో ఏ దంతాలతో సమానం?

ఎ) కుంతకాలు బి) రదనికలు

సి) అగ్రచర్వణకాలు డి) చర్వణకాలు

35. 'హెపటైటిస్' వ్యాధి ఏ విధంగా వ్యాప్తి చెందు తుంది?

1) కలుషిత నీటి ద్వారా

2) రక్తమార్పిడి ద్వారా 3) గాలి ద్వారా

ఎ) 1 బి) 1, 3 సి) 2, 3 డి) 1, 2

36. జీర్ణవ్యవస్థలో అతి పొడవైన భాగం?

ఎ) పెద్దపేగు బి) చిన్నపేగు

సి) ఆహారవాహిక డి) జీర్ణాశయం

37. వీటిలో సరైంది?

ఎ) డిసెంట్రీ – ప్రోటోజోవా

బి) కలరా – వైరస్

సి) హెపటైటిస్ – బ్యాక్టీరియా

డి) టీనియాసిస్ – శిలీంధ్రాలు

38. జీర్ణమైన ఆహారం శోషణం చెందిన తర్వాత మొదటిసారిగా ఏ అవయవానికి సరఫరా అవుతుంది?

ఎ) క్లోమం బి) గుండె

సి) కాలేయం డి) మెదడు

39. 'ఎంజైమ్‌లు' ఉండని జీర్ణరసం?

ఎ) జఠరరసం బి) లాలాజలం సి) క్లోమరసం డి) పైత్యరసం

SAKSHI

40. జీర్ణక్రియ జరగని భాగం?

ఎ) నోరు బి) జీర్ణాశయం సి) చిన్నపేగు డి) పెద్దపేగు

41. వీటిలో 'సాంగ్వివోరస్' జీవులు?

1) జలగ 2) నత్త 3) దోమ

ఎ) 1 బి) 1, 3 సి) 1, 2 డి) 2, 3

42. వీటిలో పూతికాహారులు?

1) దోమ 2) శిలీంధ్రాలు 3) ఈగ లార్వా

ఎ) 1 బి) 1, 2 సి) 2, 3 డి) 1, 3

43. లాంగర్‌హన్స్ పుటికలు ఏ భాగంలో ఉంటాయి?

ఎ) క్లోమం బి) కాలేయం

సి) మూత్రపిండం డి) మెదడు

44. లాంగర్‌హన్స్ పుటికల నుంచి విడుదలయ్యేవి?

ఎ) ఎంజైమ్‌లు బి) కొవ్వులు

సి) హార్మోన్‌లు డి) లవణాలు

45. 'జీవరసాయన ఉత్ప్రేరకాలు'గా వేటిని పిలుస్తారు?

ఎ) ఎంజైమ్‌లు బి) హార్మోన్‌లు

సి) ATP డి) పైవన్నీ

46. వీటిలో జీర్ణం కావాల్సిన అవసరం లేని పదా ర్థాలు?

ఎ) ప్రొటీన్‌లు బి) విటమిన్‌లు

సి) కొవ్వులు డి) పిండిపదార్థాలు

47. 'ట్రిప్సిన్' వేటిని జీర్ణం చేస్తుంది?

ఎ) ప్రొటీన్‌లు బి) పిండి పదార్థాలు

సి) కొవ్వులు డి) విటమిన్‌లు

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సి | 2 | డి | 3 | డి | 4 | డి | 5 | బి |
| 6 | డి | 7 | డి | 8 | డి | 9 | డి | 10 | డి |
| 11 | బి | 12 | డి | 13 | సి | 14 | సి | 15 | బి |
| 16 | బి | 17 | డి | 18 | డి | 19 | డి | 20 | బి |
| 21 | సి | 22 | సి | 23 | డి | 24 | ఎ | 25 | ఎ |
| 26 | బి | 27 | బి | 28 | సి | 29 | ఎ | 30 | డి |
| 31 | డి | 32 | డి | 33 | సి | 34 | ఎ | 35 | డి |
| 36 | బి | 37 | ఎ | 38 | సి | 39 | డి | 40 | డి |
| 41 | బి | 42 | సి | 43 | ఎ | 44 | సి | 45 | ఎ |
| 46 | బి | 47 | ఎ | | | | | | |